RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 09 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 190



2లో

## మరోసారి గొబ్బూరు ప్రజలు వైసిపి కే " జై "కొట్టారు

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

### - ఆర్టీఓ అమర నాయక్



అగ్ని న్యూస్,గిద్దలూరు: ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆర్ టీ ఓ అమర్ నాయక్, యం వి ఐ మాధవరావు లుహెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణం లో ట్రాఫిక్ సమస్యను నియంత్రించుటకు గురువారం పట్టణం లో ట్రాఫిక్ కి అంతరాయం కలిగించే ప్రాంతాల గుర్తింపు చర్యల్లో భాగంగా ఆర్ టీ ఓ మార్కాపురం, యంవిఐ వారి సిబ్బంది తనిఖీ లు నిర్వహించారు. వారు గిద్దలూరు ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ తో కలిసి ఆర్ టి సి బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ఆటో డ్రైవర్లతో అతివేగం, రోడ్లపై పార్కింగ్, ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగేలా ఆటోలను నిలుప వద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా జడ్ పి బాలుర పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



అగ్ని న్యూస్, మార్కాపురం: స్ధానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. పర్యవేక్షులుగా మార్కాపురం ఉపవిద్యాశాఖ అధికారి ఎ.చంద్రమౌళిశ్వర్ హాజరై తల్లిదండ్రులు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ పాఠశాల యాజమాన్య కమిటీ ఆవశ్యకత భాధ్య తలను వివరించి.. ఎన్నిక ప్రక్రియలో భాగస్వామ్యం వహించిన తల్లిదండ్రులను అభినందించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలో చైర్మన్ గా మంకు ఏడుకొండలు..వైస్ చైర్మన్ గా షేక్ ముంతాజ్ బేగం ఎన్నికయ్యారు.కో ఆప్టెడ్ సభ్యులుగా చలువాది మురళి, కప్పగంతుల మధుసూదన్ శాస్త్రీ ఎంపిక అయినట్లు పాఠశాల యాజమాన్య కమిటీ కన్వీనర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.పాఠశాలలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా స్కూల్ ఇన్ ఫ్రా ఇంప్రుమెంట్ పోగ్రామ్ లో భాగస్వామ్యం వహించి త్వరలో పనులు పూర్తి చేసి పాఠశాలను ప్రగతి పథంలో నడిపించడంలో సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని నూతన కమిటీ సభ్యులు తెలియజేశారు.పాఠశాల ఉపాధ్యాయులు.సిబ్బంది.. తల్లి దండ్రులు పాల్గొన్నారు.

### ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో

# ప్లేస్మెంట్ డ్రైవ్



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎక్సెల్ ఆర్ (ఎక్సెల్ ఆర్)కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపిక లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి జయ వర్మ మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం ప్రాంగణ ఎంపికలు చేసే విధంగా ఒప్పంద అంగీకార పత్రం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో

2లో

## అయ్యో....ఇంతటి ఘోరమా

### చలించిన పొదిలి సీఐ,ఎస్ఐ

### మానవత్వం చాటుకున్న పొదిలి సీఐ మల్లికార్జున్ రావు, ఎస్సై కోటయ్య



2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
09 శుక్రవారం , ఆగష్టు 2024

## మరోసారి గొబ్బూరు ప్రజలు వైసిపి కే " జై "కొట్టారు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ పోరులో ఎక్కువ శాతం టిడిపికి అనుకూల అభ్యర్థులు గెలుపొందగా, గొబ్బురుగ్రామపంచాయతీలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలు వైసీపీ అభ్యర్థుల వైపు మొగ్గు చూపారు.గొబ్బూరు గ్రామం లోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో గురువారంవిద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో 2 విద్య కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ లు వైసీపీ అభ్యర్థులు బలపరిచిన అభ్యర్థులుగెలుపొందడం విశేషం.ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా తాళ్ల బాలరాజు, వైస్ చైర్ పర్సన్ గా వెన్న శివమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా ఏలూరి గరట రెడ్డి, వైస్ చైర్మన్ గా వడ్డరపు అంజమ్మ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలుగొర్ల పెద్ద గురవయ్య, హెచ్ఎంలు దూదేకుల కాసిం, పీ. రంగారెడ్డి , ఉపాధ్యాయులు వెంగయ్య,పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని నూతన ఎన్నికైన కమిటీని అభినందించారు.

## ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

మొదటి పేజి తరువాయి

కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షం షీర్ అలీ బేగ్,కళాశాల డైరెక్టర్ మీర్జా మసూద్ అలీ బేగ్ , ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, ప్లెస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ లత, సిఎస్ఈ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి షేక్ .మహమ్మద్ రఫీ డీన్ శివకుమార్, మీరావలి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అయ్యో.....ఇంతటి ఘోరమా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, పొదిలి: సాటి మనుషుల పట్ల ప్రేమ జాలి,కరుణ, దయ చూపని దుర్మార్గ సమాజంలో నోరులేని మూగజీవాలపై సీఐ ఎస్ఐ లు జాలి చూపించారు.విధి నిర్వహణలో భాగంగా ఒంగోలు నుండి పొదిలి వస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని ఉప్పలపాడు సమీపంలో విగత జీవులుగా మారిన రెండు జింకలను చూసి మల్లికార్జున్ రావు, ఎస్సై కోటయ్య లు కన్నీటి పర్యంతమయ్యారు.గుర్తుతెలియని వాహనం ఢీకొని అప్పటికే రెండు జింకలు మృత్యువాత పడ్డాయి.రోడ్డుపై వచ్చే వాహనాలు జింకలను తొక్కిస్తుండంతో ప్రత్యక్షంగా చూసి తట్టుకోలేకపోయిన సీఐ, ఎస్ఐ వారు ప్రయాణించే వాహనాన్ని ఆపి జాలితో జింకలను రోడ్డు పక్కకు తొలగించి మానవత్వం చాటుకున్నారు.వెంటనే సీఐ మల్లికార్జున ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు.ఫారెస్ట్ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని విగత జీవులైన జింకలను తీసుకొనివెళ్లారు.మూగ జీవాల పట్ల కరుణ జాలి, దయ చూపిన సీఐ మల్లికార్జునరావు ఎస్సై కోటయ్య లను మండల ప్రజలు అభినందించారు.

పంతులు
మెన్స్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం
ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## జన క్రాంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్స్ పంపిణీ



అగ్ని న్యూస్, మార్కాపురం: జనక్రాంతి ట్రస్ట్ విజయవాడ వారి సౌజన్యం తో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బీసీ కాలనీ నందు బీసీ వసతి గృహంలోని విద్యార్థినులకు గురువారం శానిటరీ నాప్కిన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వరలక్ష్మీ, విజయలక్ష్మి, రత్నమ్మ, సుభాషిణి, ఈశ్వరి, సైకాలజిస్ట్ నారాయణం లావణ్య, సభ్యులు హాస్టల్ సిబ్బంది పాల్గొని మోటివేషన్ స్పీచ్ ఇచ్చి శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు.

## ఏకగ్రీవంగా జగన్నాధపురం ఆది ఆంధ్ర పాఠశాల కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఆది ఆంధ్ర) జగన్నాధపురం గ్రామం విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలో భాగంగా జగన్నాధపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో భాగంగా చైర్మన్ గా తంగిరాల అనిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వైస్ చైర్మన్ గా తంగిరాల మరియ కుమారిని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అంజన్ కుమార్,అలాగే సహ ఉపాధ్యాయుని అనూష,జగన్నాధపురం గ్రామ తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా గొట్టిపడియ ఎంపీపీ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం గొట్టిపడియ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరావు ఆధ్వర్యంలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా తుమ్మ కాశిరెడ్డి, వైస్ చైర్మన్ గా దానమ్మను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి క్లాసు నుండి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన 15 మంది సభ్యులు చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల కాశిరెడ్డి, ఒంటె రంగారెడ్డి, శివారెడ్డి, తుమ్మ పిచ్చిరెడ్డి, పగిడి శీను, కాశిరెడ్డి, కుందూరు అంజిరెడ్డి, ఇరుగుల మహేష్ రెడ్డి, పరమేష్ రెడ్డి, అంకిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## బీ.చేర్లోపల్లె విద్యా కమిటీ చైర్మన్ టిడిపి కైవసం



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ పోరులో ఎక్కువ శాతం టిడిపికి అనుకూల అభ్యర్థులు గెలుపొందగా, బీ చెర్లోపల్లె పల్లె గ్రామపంచాయతీ లో టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు సర్పంచ్ ఆకుమళ్ల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ పదవి టిడిపి బలపరిచిన అభ్యర్థి కైవసం చేసుకున్నారు.గ్రామం లోని జడ్పీ ఉన్నత పాఠశాలో గురువారం నిర్వహించిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలలో ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ నాయక్ పరిరక్షణలో ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగాయి. ఏకగ్రీవంగా విద్య కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ పదవులు టిడిపి బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. విద్యా కమిటీ చైర్మన్ గా బద్వేటి బాలకృష్ణ , వైస్ చైర్ పర్సన్ గా గాదం లక్ష్మీనారాయణమ్మ , కో ఆప్షన్ నెంబర్ గా నంద్యాల సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో మండల టిడిపి సీనియర్ నాయకులు ఆకుమళ్ళ యోగి రెడ్డి, చిన్న యోగి రెడ్డి పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని నూతన ఎన్నికైన కమిటీ అభినందనలు తెలిపారు.

## గిద్దలూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలి



- మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షబానా ను కోరిన బిజెపి నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి,షఫీ ఆధ్వర్యంలో మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షబానా ను మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీ వీ కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ , జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు.గిద్దలూరు చిరకాల సమస్యలు అయిన రైల్వే బ్రిడ్జి,నీటి సమస్యలు త్రాగు వ్యవసాయ అవసరాల గురించి ట్రాఫిక్ సమస్యలు సగిలేరు వరద గురించి అధినాయ కత్వానికి తెలియ చేసి వాటి పరిష్కారం కోసం తోడ్పాటు అందించాలని కోరారు.

## పొదిలికొండ పల్లె జడ్ పి హెచ్ నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక




అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలికొండ పల్లెలో గురువారం నూతన పాఠశాల యాజమాన్య కమిటీ కొరకు ఎన్నికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎలక్షన్ల అబ్జర్వర్ కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా కాల్వ. మహేశ్వరరావు, ఉపాధ్యక్షురాలిగా శనివారపు శివలక్ష్మి, సభ్యులుగా లక్ష్మీదేవి, జయలక్ష్మి, రంగస్వామి, నాగలక్ష్మి తదితరులను ఎన్నుకొన్నారు.ఎక్స్ అఫిసియో సభ్యులుగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, లక్ష్మీ ఓబులమ్మ, రత్తమ్మ, రాజ్యలక్ష్మి, రజితలను, కో ఆప్టేడ్ మెంబర్స్ గా ఆవుల గోపాల్, బడా మల్లికార్జునలను కమిటీ సభ్యులు నామినేట్ చేశారు.

## పెద్దారవీడు మండలంలో విద్యా కమిటీ ఎన్నికలలో టిడిపి ప్రభంజనం





అగ్నిన్యూస్, పెద్దారవీడు: మండలంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసులురెడ్డి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా నాయకులు గుమ్మ గంగరాజు, నక్క శీను, తోకల ఎల్లయ్య , పాల అంకయ్య, జిల్లా ఎస్సీ నాయకులు జెడ్డా రవి, లింగాల అబ్రహం, ఎంపీటీసీలు దండా వెంకటేశ్వర్ రెడ్డి, దొడ్డ భాస్కర్ రెడ్డి, ఏరువా వెంకట నారాయణ రెడ్డి, సర్పంచులు మెట్టు లక్ష్మీదేవి, ఇండ్ల రామకృష్ణారెడ్డి, ఆకుమళ్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు అన్ని ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ల పదవులు దక్కించుకొని క్లీన్ స్వీప్ చేశారు.ప్రధానమైన వైడి పాడు గ్రామ పంచాయతీలో మూడు స్కూళ్లు, తంగిరాలపల్లి గ్రామంలో మూడు స్కూళ్లు, దేవరాజుగట్టు పంచాయతీలో రెండు స్కూళ్లు, శివాపురం పాఠశాల,సుంకేసుల పంచాయతీలో మూడు స్కూళ్లు, కలనూతల పంచాయతీలో రెండుస్కూల్స్, గుండంచర్ల పంచాయతీలో రెండు స్కూళ్లు, పుచ్చకాయల పల్లి స్కూలు, బీ. చెర్లో పల్లి ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకొని పెద్దారవీడు మండలం స్కూల్ కమిటీ ఎన్నికలలో సునామి సృష్టించిన తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులను ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అభినందించారు.

## వెంకటాపురం యంపిపి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా బత్తుల శ్రీనివాసులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని వెంకటాపురంగ్రామంలో నిమండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో చైర్మన్ గా బత్తులశ్రీనివాసులు , వైస్ చైర్మన్ మోడీ కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# బురుజుపల్లి యంపియుపి పాఠశాల కమిటీ ఎన్నిక




అగ్ని న్యూస్,గిద్దలూరు: బాలికల ఉన్నత పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్ గా ఎం.బాలూ నాయక్, వైస్ ఛైర్మన్ గా వి.అన్నపూర్ణ ఎన్నికయ్యారు. బురుజుపల్లి మండలపరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా అరిగేల లక్ష్మి నారాయణ, వైస్చైర్మన్ గా పగడాల నాగమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ముండ్లపాడులో ఏకగ్రీవంగా విద్యా కమిటీ ఎన్నికలు




అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని గంజి భద్రయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల లో గురువారం విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో ఏకగ్రీవం అయ్యాయి. విద్యా కమిటీ చైర్మన్ గా కంఠ ఓబులేసు, వైస్ చైర్ పర్సన్ గా షేక్ పర్వీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కడియం శేషగిరి, బొమ్మినేని వెంకటేశ్వర్లు, సయ్యద్ భాష, మండల కోఆప్షన్ మెంబర్ సయ్యద్ పీరాఖాన్, సయ్యద్ మియా, చిన్నవలి (డుమ్ము ), పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యా కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హవా

## 100 శాతంతో విజయ దుంధుభీ మోగించిన టి డి పి నాయకులు

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని గ్రామీణాల్లో ఉన్న 59 పాఠశాలల్లో తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నాయకుల ఆధ్వర్యంలో 100 శాతం విద్యా కమిటీ ల్లో ఛైర్మన్లు, వైస్ ఛైర్మనులుగా ఎన్నికయ్యారు.గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నాయకత్వం లో గిద్దలూరు మండలం లోని ప్రతీ పాఠశాల లో మెరుగైన విద్య, పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు అందించే విధంగా కృషి చేస్తామని గిద్దలూరు మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తెలిపారు.మండలం లో నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ, సభ్యులకు మార్తాల సుబ్బారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా కమిటీ మెంబర్లు ప్రతీ ఒక్కరు తమ పరిధిలో ఉన్న పాఠశాలను విరివిగా సందర్శించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అండగా ఉండాలని సూచించారు.ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిపై నమ్మకం, ప్రేమాభిమానాలు చూపించి ఎన్నికల్లో పాల్గొని తెలుగు దేశం పార్టీ అభ్యర్థులకు విజయాన్ని అందించిన ప్రతీ విద్యార్థి తల్లి దండ్రులకు, గార్డియన్ లకు గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





# దరిమడుగు ఎస్ ఎం సి ఏకగ్రీవ ఎన్నిక

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జనరల్ పాఠశాల ఛైర్మన్ గా దూదేకుల సిద్దయ్య, వైస్ ఛైర్మన్ గా దమ్ము రాణి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్సీ పాఠశాలలో ఛైర్మన్ గా వినుకొండ శాంతకుమారి వైస్ ఛైర్మన్ గా నూనె నాగులూరి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఎర్రయ్య మాట్లాడుతూ ఎంపికైన సభ్యులు పాఠశాల అభివృద్ధి కోసం సహకరించాలని విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలలో సభ్యులు పాల్గొనాలని తెలిపారు. ఎస్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ నాగమణి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న విద్యార్థులు బడి బయట లేకుండా బడికి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి పాఠశాలలకు చైర్మన్, వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన సభ్యులందరూ కూడా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు గమనిస్తూ ఎప్పటికప్పుడు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని కమిటీ సభ్యులకు సూచించారు ప్రభుత్వం నుండి వస్తున్న తల్లికి వందనం వంటి పథకాలపై అవగాహన కల్పించారు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాఠశాలలకు అభివృద్ధి బాటలు వేస్తారని ఈ సందర్భంగా ఆయన కితాబిచ్చారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కౌలు రైతుల కార్డులు జారీపై అవగాహన



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నందు వి ఆర్ ఓ, వి ఏ ఏలకు తహసీల్దార్ ఆధ్వర్యంలో కౌలు రైతుల కార్డులు జారీచేయుట గురించి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో తహసీల్దార్ యం.హరిబాబు మాట్లాడుతూ వి ఆర్ ఓ లు, వి ఏ ఏలు గ్రామాల్లో పర్యటించి ప్రతి కౌలు రైతును గుర్తించి కౌలు కార్డులు అందచేయ్యాలని కోరారు. అదే విధంగా మండల వ్యవసాయ అధికారి కె .వి.శేషరెడ్డి మాట్లాడుతూ కౌలు కు పొలం తీసుకొని పంటలు వేసే ప్రతి రైతు కౌలు కార్డు తీసుకొని పంటలు సాగు చేయాలి అని తెలిపారు. కౌలు కార్డులు ఉన్న వారికీ పంటపై మాత్రమే అధికారాలు ఉంటాయని ,భూమి మీద ఎటువంటి హక్కు ఉండదని అని తెలిపారు కౌలు కార్డులు ఉన్న రైతులకు మాత్రమే పంట నమోదు, పంట నష్ట పరిహారం, పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. కౌలు కార్డులు లేకుండా పొలం సాగుచేస్తున్న వారికి ఎటువంటి భరోసా ఉండదని కావున కౌలుకు పొలం తీసుకునే ప్రతి రైతు మీ గ్రామ విఆర్ఓ ను లేదా వి ఏ ఏను సంప్రదించి కౌలు కార్డులు తీసుకోవాలని సూచించారు. ఈ కౌలు కార్డులు వలన భూ యజమాని కి ఎటువంటి నష్టం వాటిల్లదు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ , మండల వ్యవసాయ అధికారి, డి.టి, ఆర్ ఐ, ఏ ఈ ఓ, వి ఆర్ ఓ లు, వి ఏ ఏ లు పాల్గొన్నారు.

# తర్లుపాడు జడ్ పి పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల అభివృద్ధి కి తర్లుపాడు గ్రామానికి చెందిన దొడ్డా సుబ్బారెడ్డి 10075/- రూపాయలు, మాజీ సర్పంచ్ కందుల కళావతి రత్నకుమార్ లు 10075/- రూపాయలు విరాళాన్ని మార్కాపురం యువనాయకులు కందుల విగ్నేష్ రెడ్డి చేతులు మీదుగా ప్రధానోపాధ్యాయులు మత్తోజు సుధాకర్ కు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన వారిని పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేసారు.



## దరిమడుగు జడ్ పి పాఠశాల చైర్మన్ గా సంపంగుల సుబ్బారావు




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి చైర్మన్ గా సంపంగుల సుబ్బారావు, వైస్ చైర్మన్ గా నాగలక్ష్మి ఏకీగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మార్గదర్శకాల మేరకు ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఎన్నుకున్న 15 మంది సభ్యులలో చైర్మన్, వైస్ చైర్మన్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రశాంతమైన వాతావరణంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరగడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి హాజరై మాట్లాడుతూ చైర్మన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన ఇరువురు పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఎప్పటికప్పుడు విద్యార్థుల చదువుపట్ల, మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల వసతులు ఏర్పాట్ల విషయంలో మీ వంతు సహకారం పాఠశాలకు ఎల్లప్పుడూ ఉండాలని పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు మన గ్రామానికి మంచి పేరు తీసుకుని వచ్చి మండలంలోని కాదు జిల్లాలో ఒక గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎన్నికైన సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు



అగ్ని న్యూస్,మార్కాపురం: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మార్కాపురంలో పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీదేవి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ యం మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మార్గదర్శకాల మేరకు ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులను చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గా పఠాన్ నాగూర్ , వైస్ చైర్మన్ గా వంకేశ్వరం అంజలి లు ఎన్నికయ్యారు.ఎక్స్ అఫిషియో సభ్యులుగా పాఠశాల హెచ్ యం వి. శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు , స్థానిక వార్డు మెంబరు షేక్ సలీం , అంగన్వాడీ కార్యకర్త వి.అశ్విని , ఎ. యస్. యం. యల్. సుశీల , మహిళా సమాఖ్య అధ్యక్షురాలు యం.పద్మావతి , కో ఆప్టెడ్ సభ్యులుగా గోళ్ళ వరలక్ష్మి , మర్రిపూడి రామకృష్ణ ఎన్నికయ్యారు.చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యులచే ప్రమాణ స్వీకారం, ప్రతిజ్ఞ చేయించారు చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యులందరూ మధ్యాహ్న భోజనం స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 3గం. లకు మొదటి పాఠశాల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించి, మినిట్స్ ను నమోదు చేయడం జరిగింది.ఎన్నికల పర్యవేక్షకులుగా బేబీ రాణి, యం. రవి చంద్ర కుమార్ , నిర్వాహకులుగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు యస్. రమాదేవి, షేక్ రుక్సానా పర్విన్, బి. రేణుక, డి. వెంకటేశ్వర్లు, లక్ష్మీ కామేశ్వరీ, జానకీ రాణి, రాజేశ్వరి, భవనం ప్రమీల,బి. వి.శైలజ, మెహర్ జ్యోతి లు వ్యవహరించారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



# విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవం

- మండలంలో 51 పాఠశాల్లో 49 ఏకగ్రీవం
- గోరుగుంతలపాడు పాఠశాలలో ఎన్నిక
- పత్తేపురం పాఠశాల లో కోరం లేక నిలుపుదల

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో విద్యాకమిటి చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కుమారుడు కందుల విగ్నేష్ రెడ్డి అభినందనలు తెలియజేసారు. తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా వెన్నా రాజారామ్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కొండెబోయిన దుర్గాభవాని ని ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మత్తోజు సుధాకర్ తెలిపారు. తర్లుపాడు హిందూ పాఠశాల చైర్మన్ గా పఠాన్ ఫిరోజ్ ఖాన్, వైస్ చైర్మన్ గా ఈర్ల వరలక్ష్మీను ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య తెలిపారు. తర్లుపాడు ఉర్దూ పాఠశాల చైర్మన్ గా షేక్ కరీముల్లా, వైస్ చైర్మన్ వనపర్తి మరియమ్మ ను, ఆడపిల్లల బడి చైర్మన్ గా గుణిపాటి గురవయ్య, వైస్ చైర్మన్ గా నరసింగం కాశమ్మ ను, ఎస్ సి పాఠశాల లో చైర్మన్ గుంటు లెజెండ్, వైస్ చైర్మన్ మేరీ ను ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య, కాళంగి శ్రీనివాసులు, మేకల వెంకట్, ఈర్ల వెంకటయ్య, ఈర్ల కాశయ్య, కుందురు చిన్నకాశి రెడ్డి, వెన్నా వెంకట రెడ్డి, షేక్ అఫ్రోజ్, షేక్ ఖాసీం వలి, షేక్ ఖాదర్ బాషా, కొలగట్ల గంగాధరరెడ్డి, వనపర్తి నాగేంద్ర, జాన్ బనియన్, గోసు నరసింహ, గోసు వెంకటేశ్వర్లు, పొదిలి వెంకటేశ్వర్లు, గాలి రంగారెడ్డి, పిన్నిక బాలరాజు, జనసేన నాయకులు కొండెబోయిన సునీల్, రత్న కుమార్,గుంటూ మోషే, గంజరపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు





## ఎన్నికైన చైర్మన్ లను సత్కరించిన టీడీపీ శ్రేణులు

తర్లుపాడు గ్రామం లో గల అయిదు పాఠశాల లో విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన వెన్నా రాజా రామ్ రెడ్డి,పఠాన్ ఫిరోజ్, గుంటూ లెజెండ్, షేక్ కరీముల్లా,గుణిపాటి గురవయ్య, వైస్ చైర్మన్ కొండెబోయిన దుర్గా భవాని,వనపర్తి మరియమ్మ,మేరీ, ఈర్ల వరలక్ష్మి, నరసింగం కాసమ్మ లను ముస్లిం మైనారిటీ టీడీపీ నాయకులు షేక్ అఫ్రోజ్, షేక్ ఖాదర్ బాషా, షేక్ ఖాసీం వలి లని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపార.టీడీపీ నాయకులు సుబ్బయ్య, ఈర్ల కాశయ్య, గోసు నరసింహ,గోసు వెంకటేశ్వర్లు, మెకల వెంకట్, వెన్నా వెంకటరెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి, గాలి రంగారెడ్డి,కాళంగి శ్రీనివాసులు, పిన్నిక బాలరాజు ఎన్నికైనవారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.













# బాధిత విద్యార్ధికి అండగా ఉంటాం



## - విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శామంతపూడి నాగేశ్వరరావు



అగ్ని న్యూస్,పొదిలి: పొదిలిలో ఉపాధ్యాయుడు బెత్తం తగిలి గాయపడిన పదిరి రామలక్ష్మణ్ కు ఎటువంటి సహాయం కావాలన్న అండంగా ఉంటామని పొదిలి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు అన్నారు.గాయపరిచిన ఉపాధ్యాయుడు బాధిత విద్యార్ధికి వైద్య సహాయం చేయిస్తానని హామీ ఇచ్చారని ఇది చాల సంతోషకరమని తెలిపారు.ఒకవేళ ఉపాధ్యాయుడు వైద్య సహాయం నిరాకరిస్తే తన సొంత నిధులు వెచ్చించి విద్యార్థికి కనుచూపు వచ్చేంతవరకు వైద్యం అందిస్తానని తెలిపారు. బాధిత విద్యార్ధి ఇంటికి వెళ్ళి విద్యార్ధిని పరామర్శించి వారి కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వినుకొండ మల్లిఖార్జునరావు, శ్యామల, నూతక్కి  నాగేశ్వరరావు సంఘ సభ్యులు  తదితరులు పాల్గొన్నారు.

